www.methukuseema news
Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం
తెలుగు డిజిటల్ దిన పత్రిక


హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | మంగళవారం | 22 అక్టోబర్ 2024

మెతుకు సీమ
నిత్యం - ప్రజల పక్షం
తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలనా కథనాలకు కేరాఫ్ గా నిలిచిన ' మెతుకు సీమ '
విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలంగా దూసుకెళ్తున్న ' మెతుకు సీమ '
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా,
నియోజకవర్గం జిల్లాల వారీగా విలేకరులు కావలెను.
9032793832 , 8848667610

Published from : Hyderabad,Sanagareddy
పేజీలు :05 వెల : 5.00

## ప్రధాని మోదీ డిగ్రీపై వ్యాఖ్యలు కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురు

- మోదీ డిగ్రీపై కేజ్రీవాల్ వ్యాఖ్యల మీద గుజరాత్ వర్సిటీ పరువునష్టం దావా
- కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేసిన ట్రయల్ కోర్టు
- సమన్లు కొట్టివేయాలంటూ సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్
- ట్రయల్ కోర్టు ఆదేశాల కొట్టివేతకు సుప్రీంకోర్టు నిరాకరణ



న్యూ ఢిల్లీ,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : ప్రధాని నరేంద్రమోదీ డిగ్రీ విద్యార్హతపై వ్యాఖ్యల కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. కొన్నాళ్ల క్రితం ప్రధాని మోదీ డిగ్రీపై మిగతా 2 లో..

## దేశ అంతరంగిక భద్రతలో

# పోలీసుల పాత్ర కీలకం

## విధినిర్వహణలో అమరులైన ఎస్పీ, ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్ల పరిహారం అందిస్తాం

- డీఎస్పీ, ఏఎస్పీ స్థాయికి రూ.కోటి 50 లక్షలు.. ఎస్సై, సీఐ ర్యాంకులకు రూ.కోటి 25 లక్షలు..
- శాశ్వత అంగవైకల్యం పొందిన పోలీసులకూ పరిహారం ఇస్తాం
- ప్రజలు ప్రశాంతంగా ఉంటున్నారంటే పోలీసులే కారణం
- రాష్ట్ర అభివృద్ధిలోనూ పోలీసులదే కీలక బాధ్యత
- శాంతిభద్రతలతోనే రాష్ట్రానికి పెట్టుబడి అవకాశాలు
- పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో సీఎం రేవంత్






హైదరాబాద్,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తూ ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోలీసులకు చెప్పారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంలో జరిగిన ఘటనను ఉటంకిస్తూ, ప్రజల్లో విబేధాలు సృష్టించాలన్న సంఘ వ్యతిరేక శక్తుల చర్యలను నియంత్రించడంలో ప్రభుత్వం పోలీసులకు సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా గోషామహల్‌లో నిర్వహించిన ఫ్లాగ్ డే పరేడ్‌లో పాల్గొని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళు లర్పించారు. అనంతరం అమర పోలీసు కుటుంబాలతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఏ రాష్ట్రమైనా ప్రగతి పథంవైపు మిగతా 2 లో..

## గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలపై

# జోక్యం చేసుకోలేం

- మధ్యంతర ఉత్తర్వులూ ఇవ్వలేం
- సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టీకరణ
- యధాతథంగా పరీక్షల నిర్వహణ



న్యూ ఢిల్లీ,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్పై జోక్యం చేసు కునేందుకు, మధ్యంతరఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు తన మధ్యంతర ఉత్తర్వుల్లో అన్ని అంశాలూ స్పష్టంగా చెప్పిందని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లో ఉన్నప్పుడు జోక్యం చేసుకోవడం సరికాదని పేర్కొంది. ఫలితాల విడుదలకు ముందే తుది విచారణ ముగించాలని హైకోర్టుకు సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 రద్దు చేయాలని కోరుతూ గ్రూప్- 1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తీర్పు వచ్చే వరకు పరీక్షలు వాయిదా వేయాలని కోరారు. జీవో 55నే అమలు చేయాలని కోరినా సీఎం పట్టిం చుకోవడం లేదని పిటిషన్లో పేర్కొన్నారు. దివ్యాంగులు రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55 కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న జారీ చేసిన జీవో 29నిరద్దు చేయాలని గ్రూప్-1 అభ్యర్థులు కోరుతున్నారు. జనరల్ కేటగిరీలోని అభ్యర్థుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన వారిని అన్‌రిజర్వుడుగానే పరిగణిస్తుండటం వల్ల దివ్యాంగ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందన్నారు. వారికంటే ఎక్కువ మార్కులు వచ్చినా.. రిజర్వేషన్ కేటగిరీగానే పరిగణించి 1:50 కింద అభ్యర్థులను మెయిన్స్కు పిలవాలని కోరుతున్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించిన వివాదం నేపథ్యంలో గ్రూప్-1 పరీక్షలు నిలిపివేయాలని కొందరు అభ్యర్థులు కోరగా..హైకోర్టు నిరాకరించింది. నోటిఫికేషన్ రద్దు చేయాలన్న అభ్యర్థనను తిరస్కరించిన ఉన్నత న్యాయస్థానం.. నియామకాలు తుది తీర్పునకు లోబడి ఉంటాయని విచారణ వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సోమవారం నుంచి జరగాల్సిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు లైన్ క్లియర్ అయింది. ప్రస్తుత దశలో పరీక్షల నిర్వహణలో తాము జోక్యం చేసుకోలేమని తెలిపింది. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ఈనెల 27వ తేదీ వరకు గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని టీజీపీ ఎస్సీ షెడ్యూల్ విడుదల చేసింది. పరీక్షలు వాయిదాకు నిరాకరిస్తూ పిటిషన్ను తిరస్కరించడంతో దీంతో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తెలంగాణలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల కోసం టీజీపీఎస్సీ పూర్తి ఏర్పాట్లు చేసింది. అక్టోబర్ 21 నుంచి 27వ తేదీ వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 31,383 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో 46 పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేశారు. హైదరాబాద్ జిల్లాలో 8, రంగారెడ్డి జిల్లాలో 11, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 పరీక్ష కేంద్రాలను టీజీపీ ఎస్సీ ఏర్పాటుచేసింది. అన్ని కేంద్రాల వద్ద ఏవిధమైన అవకతవకలు, అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసు శాఖ తెలిపింది. పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారు. 2011 తర్వాత గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ కారణాలతోవాయిదాపడుతూ వచ్చింది. దీంతో ఎలాంటి లోపాలు లేకుండా పరీక్షల నిర్వహణకు టీజీపీఎస్సీ ఏర్పాట్లు చేసింది. ప్రతి పరీక్ష హాల్, చీఫ్ టెండెంట్ రూమ్, పరిసర ప్రాంతాలన్నింటిలోనూ సీసీ టీవీలను ఏర్పాటు చేసింది. టీజీపీఎస్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా సీసీ టీవీలను పర్యవేక్షించనుంది. పరీక్షల నిర్వహణలో ప్రతి షిఫ్ట్ కచ్చితమైన నియమ నిబంధనలు పాటించేలా స్పష్టమైన మార్గదర్శకాలను అధికారులు జారీచేశారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు తీసుకునేందుకై ప్రత్యేక సిబ్బందిని నియమించారు.

# పత్తి రైతులకు అండగా ఉంటాం

## వారిని మోసం చేస్తే కఠిన చర్యలు ప్రైవేటు వ్యాపారులకు మంత్రి తుమ్మల హెచ్చరిక



హైదరాబాద్,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : పత్తి రైతులను మోసం చేసే ప్రైవేటు వ్యాపారులపై చర్యలు తప్పవని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు హెచ్చరించారు. రైతులకు ఇబ్బంది లేకుంగా రెవెన్యూ మార్కెటింగ్ అధికారులు దగ్గరుండి చూడాలని అన్నారు. గుర్రాలపాడులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా 40 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారని తెలియజేశారు. వాతావరణ పరిస్థితుల దృష్టా ఈ సారి పత్తి దిగుబడి తగ్గిందని, ఖమ్మం జిల్లాలో 17 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. ఖమ్మం జిల్లాల్లో తొమ్మిది సిసిఐ కొనుగోలు కేంద్రాలు ద్వారా పత్తి కొనుగోలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులు సంప్రదాయ పంటలు నుంచి ఉద్యాన పంటల వైపు మళ్లాలన్నారు. పత్తి, మిర్చి స్థానంలో పామాయిల్ సాగు చేస్తే అధిక లాభం వస్తుందని, రైతులకు గిట్టుబాటు ధర అందించాలనేదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. రైతులు నాణ్యమైన పత్తి తెచ్చి గరిష్ట ధర పొందాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. ఎనుమాముల మార్కెట్లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. ఎనుమాముల మార్కెట్ కు వచ్చిన ప్రతి పత్తి బస్తాను కొనుగోలు చేస్తామని సురేఖ స్పష్టం చేశారు. ఎనుమాముల మార్కెట్ కు తెల్ల బంగారం పోటెత్తింది. వరంగల్ ఎనుమాముల మార్కెట్లో క్వింటాల్ పతి ధర రూ. 7521గా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని గుర్రాలపాడులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈసారి పత్తి దిగుబడి తగ్గిందన్నారు. ఖమ్మం జిల్లాలో 17 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేశారు. జిల్లాలో 9 సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. 'రైతులకు ఇబ్బంది లేకుండా రెవెన్యూ, మార్కెటింగ్ అధికారులే చూడాలన్నారు. అన్నదాతలను మోసం చేసే ప్రైవేటు వ్యాపారులపై చర్యలు తప్పవు. రైతులు సంప్రదాయ పంటల నుంచి ఉద్యాన పంటల వైపు మళ్లాలి. పత్తి, మిర్చి స్థానంలో పామాయిల్ సాగు చేస్తే అధిక లాభం. పంటలకు గిట్టుబాటు ధర అందించాలనేదే మా ప్రభుత్వ సంకల్పం' అని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇదిలావుంటే వరంగల్లోని ఎనుమాముల మార్కెట్లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు.

# రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రహస్య స్నేహితుడని విమర్శ



హైదరాబాద్,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ రహస్య స్నేహితుడు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మంత్రులే కూల్చేస్తారంటూ బండి సంజయ్ బాధపడిపోతున్నాడని ఎద్దేవా చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై దాడులు జరిగి 20 రోజులైనా ఎవరూ మాట్లాడటం లేదన్నారు. కర్ణాటకలో తమ ఎమ్మెల్యేలను బీజేపీ కొనుగోలు చేస్తోందని అక్కడి సీఎం సిద్ధరామయ్య చెబుతున్నారని, ఇక్కడ మాత్రం బీజేపీ, కాంగ్రెస్ రహస్య స్నేహాన్ని కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కర్ణాటకలో అంతపెద్ద వాల్మీకి స్కాం జరిగి... అందులో తెలంగాణ కాంగ్రెస్ నేతల హస్తం ఉంటే ఇప్పటి వరకు మిగతా 2 లో..


## ప్రధాని మోదీ డిగ్రీపై వ్యాఖ్యలు కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి గుప్పించారు. మోదీ డిగ్రీపై కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలను గుజరాత్ యూనివర్సిటీ ఖండించింది. అంతేకాదు, ఢిల్లీ మాజీ సీఎంపై పరువునష్టం కేసు దాఖలు చేసింది. ఈ కేసులో కేజ్రీవాల్‌కు ట్రయల్ కోర్టు సమన్లు జారీ చేసింది. ట్రయల్ కోర్టు ఇచ్చిన సమన్లను కొట్టివేయాలని కోరుతూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. విచారణ అనంతరం, ట్రయల్ కోర్టు ఆదేశాలను కొట్టివేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు.

## రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రహస్య స్నేహితుడని విమర్శ

మొదటిపేజీ తరువాయి చెప్పాలన్నారు. అమృత్ స్కాంలో సీఎం బావమరిదికి కాంట్రాక్ట్ ఇచ్చి అవినీతి చేస్తున్నారని తాను కేంద్రమంత్రికి లేఖ రాసినా ఇప్పటికీ స్పందించలేదన్నారు. ఎవరికి ఎవరు దోస్తులో ప్రజలకు అ న్నీ తెలుసని వ్యాఖ్యానించారు. అవసరమైనప్పుడు అన్ని బయటపడతాయన్నారు. ప్రజలపై భారీగా విద్యుత్ బిల్లుల పేరుతో భారం మోపనున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచాలంటూ 9 ప్రతిపాదనలు ఏవైతే డిస్కంలు చేశాయో వాటిని విరమించుకోవాలని ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్ కమిటీ ఛైర్మన్‌ను కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. ఇళ్లలో వాడుకునే కరెంట్‌కు సంబంధించి నెలకు రూ.300 యూనిట్లు దాటితే ఫిక్స్ డ్ ఛార్జీలు రూ.10 నుంచి ఏకంగా రూ.50 పెంచాలని ప్రతిపాదన చేశారని మండిపడ్డారు. ఇది అతి ప్రమాదకరమైన ప్రతిపాదన అన్నారు. ఈ ఒక్క నిర్ణయం మొత్తం ప్రజల ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లోకి నెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

# నేల మీద నేత నాయిని



చీఫ్ ఎడిటర్
టి .ప్రవీణ్ కుమార్
అక్టోబర్ 22
8848667610

అక్టోబర్ 22
వర్ధంతి





నాయిని నర్సింహారెడ్డి ఒక అద్భుతమైన డౌన్ టూ ఎర్త్ నాయకుడు. ఆయన పక్కా నేల మీది మనిషి నేల విడిచి ఎన్నడూ సాము చేయలేదు. హైదరాబాద్ సిటీలో బుల్లెట్ నర్సన్న, సిటీ బస్తిల్లో పెద్దన్న, పేద ప్రజల బాస నాయిని నర్సింహారెడ్డిగా ఉండేవారు. ఆయన చనిపోయి నాలుగేండ్లు కావస్తుంది.
ఈ నెల 22 ఆయన వర్ధంతి ఉన్నది. ఈ సందర్భంగా నాయినిని గుర్తుచేసు కుంటూ ఈ వ్యాసం రాస్తున్నాను.

### తెలంగాణకు గుండెకాయ

తెలంగాణకు గుండెకాయ లాంటి సింగరేణి ప్రాంత నల్ల నేలలో మాజి మంత్రి, ప్రముఖ ట్రేడ్ యూనియనిస్టు నాయిని నర్సింహారెడ్డి జ్ఞాపకాలను, ఆయనతో అనుబందాన్ని కార్మికులు నెమరు వేసుకుంటున్నారు. ఆయన గొంతు, అడుగుపెట్టిన ప్రాంతాల్లో ఆయన ఆరాట, పోరాటాలను గుర్తు చేసుకుంటున్నారు. నిర్మోహమాటంగా మాట్లాడటం న్యాయం వైపు నిలబడటం, అన్యాయాన్ని సహించక పోవడం నర్సింహారెడ్డి నైజం. ఆయన తీవ్ర అనారోగ్యంతో తన 86వ ఏట నాలుగు సంవత్సరాల క్రితం నాయిని నర్సింహారెడ్డి మరణించినప్పటికి, నల్ల నేల గుండెల్లో చిరస్మరణీయుడిగా ఉన్నారు. బొగ్గుగని కార్మికులకు 5 దశాబ్దాల పాటు ఆయన పలు పోరాట, ఆరాటలలో మద్దతుగా నిలిచారు. మూడుసార్లు శాసనసభ్యుడిగా, రెండు సార్లు రాష్ట్ర మంత్రిగా, ఒక్క సారి ఎమ్మెల్సీగా సేవలందించిన నాయిని నర్సింహారెడ్డి, కార్మిక నేతగా ప్రస్థానం హైదరాబాదులో కార్మిక నాయకునిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1970 ప్రాంతంలో ఆయన సోషలిస్టు పార్టీలో చేరి కార్మిక నాయకునిగా ఎదిగారు. గత పదమూడు ఏండ్ల క్రితం వరకు కూడా నర్సింహారెడ్డి బుల్లెట్ పైనే హైదరాబాదులో తిరిగేవారు. దాదాపు పాతిక యూనియన్లకు ఆయన అధ్యక్షునిగా కొనసాగారు. హైదరాబాదులో 1978లో ముషీరాబాదు నుంచి మొదటి సారి జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

### మంత్రిగా సేవలు

1985, 2004లోనూ ఆయన ఎమ్మెల్యేగా ఉన్నారు. 2005 నుంచి 2008 వరకు సంయుక్త ఆంధ్రప్రదేశ్లో టీఆర్ఎస్ వైపు నుంచి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా కొనసాగారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత మొట్టమొదటి హోంమంత్రిగా, అలాగే కార్మిక శాఖ మంత్రిగా కూడా 2014 నుంచి 2019 వరకు కొనసాగారు. ఎమ్మెల్సీగా ఉండి ఆయన మంత్రి అయ్యారు. మరణానికి ముందు ఆయన ఎమ్మెల్సీ కాల పరిమితి ముగిసింది. నల్గొండ జిల్లా దేవరొండ సమీపంలోని నేరేడుగొమ్మ గ్రామంలోని వ్యవసాయ కుటుంబంలో 1934 మే 12న జన్మించిన నాయిని నర్సింహారెడ్డి హెచ్ఎస్సీ వరకు చదువుకున్నారు. వజీర్ సుల్తాన్ టొబాకో చార్మినార్ సిగరేట్ ఫ్యాక్టరీల లో ఆయన కార్మిక నాయకునిగా ఉన్నారు. 1984లో ఇల్లందులో జరిగిన హెచ్ఎంఎస్ మహా సభల్లో ఆయనను సింగరేణి హెచ్ఎంఎస్ అనుబంధ కార్మిక సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అప్పుడు యూనియన్ కు ప్రధాన కార్యదర్శి దివంగత జాడి దుర్గయ్య కొనసాగేవారు. జాడి దుర్గయ్య మరణానంతరం అధ్యక్షునిగా 2014 వరకు నర్సింహారెడ్డి కొనసాగారు. ఆ యూనియన్ కు ప్రధాన కార్యదర్శిగా రియాజ్ అహ్మద్ కొనసాగారు. జాతీయ హెచ్ఎంఎస్ ఉపాధ్యక్ష పదవిలో నాయిని నర్సింహారెడ్డి తుది ఊపిరి కొనసాగారు. అనుబంధ తెలంగాణలో టీబీజీకేఎస్ ఏర్పడినప్పటికి నర్సింహారెడ్డి ఆ యూనియన్లో చేరలేదు. ప్రస్తుతం రాష్ట్ర హెచ్ఎంఎస్ అడహక్ కమిటీ అధ్యక్షునిగా నాయిని నర్సింహారెడ్డినే తాను ఊపిరి విడిచే దాకా ఉన్నారు. ప్రముఖ జాతీయ సోషలిస్టు జనతా పార్టీ సీనియర్ నాయకులు మధు దండావతే, జార్జి ఫెర్నాండెజ్, కమలాసిన్హా, మాజీ కేంద్ర మంత్రి జయపాల్ రెడ్డి, బాబుల్ రెడ్డి లాంటి వారితోనూ నాయిని నరసింహారెడ్డికి అనుబంధం ఉండేది. జాతీయ స్థాయిలో జరిగిన పలు సమ్మెలు పోరాటాలకు నర్సింహారెడ్డి నాయకత్వం వహించారు. ఏపీసీఎల్సీ (పౌర హక్కుల సంఘం)తోనూ ఆయనకు అనుబంధం ఉండేది. రాత్రికి రాత్రి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో కోల్ బెల్ట్ ప్రాంతంలో యువకులు, కార్మికులను మాయం చేసి నిర్బందించి ఎన్కౌంటర్లకు గురి చేసినప్పుడు రమేజాబీ, రాజేశ్వరి లాంటి కేసుల సందర్భంగా కాల్పులు జరిగినప్పుడు మందమర్రిలో కార్మికులపై కాల్పులు జరిగినప్పుడు ఏర్పాటు చేసిన నిజనిర్ధారణ కమిటీలలో నాయిని నర్సింహారెడ్డి సభ్యునిగా ఉండి రాజ్యహింసను బాహటంగా వ్యతిరేకించడం, ఖండించడం జరిగింది. గోదావరిఖని, బెల్లంపల్లి ప్రాంతాలలో మంచినీరు. విద్యుత్తు, ఇంటి స్థలాల కోసం జరిగిన పలు ఆందోళనలలో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం, హెచ్చె మ్మెస్ సింగరేణి కార్మిక సమాఖ్య, ఐఎఫ్ టి యు తదితర విప్లవ సంఘాలు నిర్వహించిన పోరాటాల్లో, సమ్మెల్లో నర్సింహారెడ్డి నేరుగా పాల్గొని, మద్దతు ఇచ్చి పలు మార్లు అరెస్టు అయిన దాఖలాలు న్నాయి. దశాబ్దాల క్రితం గోదావరిఖనిలో రియాజ్ అహ్మద్ అమరణ నిరహార దీక్ష చేసిన సందర్భంలోనూ నిర్బంధాలు ఎదురుకాగా కార్మికులకు మద్దతుగా నిలబడ్డారు. 99 రోజుల సింగరేణి ట్రేడ్స్ మెన్ల సమ్మె, 45 రోజుల హెల్పర్ల సమ్మెకు నాయిని నర్సింహారెడ్డి నాయకత్వం వహించారు. శాసనసభ్యుడిగా ఉన్న సందర్భంలో నర్సింహారెడ్డి కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో గొంతెత్తి పోరాడే వారు. ఆసుపత్రులు, తట్టాచెమ్మాస్ విషయంలో, అటు విద్యా సంస్థల విషయంలో జరిగిన భారి సమ్మెకు, పోరాటానికి అండగా ఆయన నిలబడ్డారు. కొమురం భీం జిల్లాలోని సిర్పూర్ పేపర్ మిల్లు కార్మిక సంఘానికి అధ్యక్షునిగా కొనసాగారు. కార్మికుల సమస్యలపై ఆయన అన్ని కార్మిక సంఘాలతోనూ కలిసి పని చేసేవారు. కార్మికుల ఇండ్ల స్థలాల విషయంలో గోదావరిఖని ప్రాంతంలో ఖాళీగా ఉన్న స్థలాలలో ఆక్రమణ చేసి, మరీ స్థలాలు ఇప్పించారు. సామాన్య కార్మికుని ఇంటికి వచ్చి మరీ బోజనం చేసే వారు. 1975లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి జైలుకు కూడా వెల్లిన చరిత్ర నర్సింహారెడ్డికి ఉంది. 1969లో తొలి తెలంగాణ సాధన ఉధ్యమం నుంచి మలి సాధన ఉధ్యమం వరకు నాయిని నర్సింహారెడ్డి కీలక పాత్ర పోశించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు మాత్రమే ఆయన పెద్దన్న కాదు.. ఆయన మలి దశ తెలంగాణ ఉద్యమానికే పెద్దన్నగా పేర్కొనవచ్చు. వయసు 80 దాటినా తెలంగాణ ఉద్యమంలో ఆటాపాటలో తన మనుమళ్ల వయసున్న తెలంగాణ యువతతో ఆడి పాడే వారు. డ్యాన్సులు చేసేవారు. ఆయన మరణించే ముందు వరకు కూడా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఎవరైన ఒక్క మాటంటే కూడా ఆయన భరించేవారు కాదు. అప్పటికప్పుడే కౌంటర్ ఇచ్చేవారు. నాయిని నర్సింహారెడ్డి దేశంలోనే ఒక అత్యుత్తమ ట్రేడ్ యూనియనిస్టుగా పేర్కొనవచ్చు. ఆయన తెలంగాణ ఉద్యమంలో, అంతకు ముందు సింగరేణిలో జరిగిన సభలు, సమావేశాలకు వచ్చినప్పుడు ఆయనతో నాకు మంచి అనుబంధం ఉండేది. కనబడితే చాలు భయ్యా అంటూ ముందుకు వచ్చి నన్ను కౌగిలించుకునేవారు. వేదికలపై తెలంగాణ ఉద్యమంలో ఆయనతో పాటు నన్ను తీసుకొని అస్పైదులా ఆడేవారు. సింగరేణితో దశబ్దాల అనుబంధం సింగరేణి జేఏసీకి నేను చైర్మన్ గా ఉండటం వల్ల కోల్బెల్ట్ ప్రాంతంలో జరిగిన పలు కార్యక్రమాల్లో ఆయనతో పాల్గొనేవాడిని. ఆయనను పలు మార్లు ఇంటర్వ్యూ చేసే అవకాశం నాకు వచ్చింది. నన్ను నేను ఆయన కన్నా చిన్నవాడినైనా నన్ను చాలా ప్రేమగా, గౌరవంగా మునీర్ భాయ్ అని పిలిచే వారు, నేను అయన ఉద్యమ సమయంలో కలిసి వేదికలను పంచుకున్నాము. ఆయనను పక్కా సామాన్యుడి గుండెచప్పుడుగా పేర్కొనవచ్చు. హైదరాబాద్ సిటీ లో ఒక మంచి ట్రేడ్ యూనియనిస్ట్ గా పేర్కొనవచ్చు. కోల్ బెల్ట్ ప్రాంతా నికి వచ్చినప్పుడు ఆటోలు, మోటర్ సైకిల్ పై తిరిగే వారు. ఎక్కువ సార్లు బొగ్గుగనుల సందర్శించిన జాతీయ స్థాయి కార్మిక నాయకుడిగా ఆయనను పేర్కొనవచ్చు. తమ వాళ్ల కోసం ఆయన ఆరాట పడేవారు. బొగ్గుగని కార్మికులపై ఆయనకు ప్రత్యేక ప్రేమ ఉండేది. నాయిని నర్సింహారెడ్డి చాలా నిర్మోహమాటస్థుడు. చివరి రోజుల్లో తనను ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్లక్ష్యం చేస్తున్నారనే అసంతృప్తి ఆయనలో ఉండేది. తనకేం పదవి ఇవ్వలేదని చెప్పేవారు. తన అల్లుడికి ఎమ్మెల్యే టికెట్టు ఇవ్వలేదని పేర్కొనేవారు. బాహటంగానే ఈ విషయంలో ఆయన మాట్లాడారు. చివరి రోజుల్లో కొంత అసంతృప్తి తో ఉన్నారు. 2020 అక్టోబర్ 22న నాయిని నర్సింహారెడ్డి మరణించారు. ఒక నిర్మొహమాట నేత ఆయన ఒక గొప్ప నాయకుడు. ఆయన భౌతికంగా మన మధ్యన లేక మూడేండ్లు అయినా, ఆయన జ్ఞాపకాలు చిరస్మరణీయంగా ఉండిపోతాయి. ఆయన గంభీర జీర గొంతు మనకు, మన చెవుల్లో వినిపిస్తూనే ఉంటుంది. సీఎం కేసీఆర్ ను పల్లెత్తు మాట కూడా అననివ్వని నేత, నాయిని జ్ఞాపకాలు వెంటాడుతూనే ఉంటాయి అంటే అతిశయోక్తి కాదు. తెలంగాణలోని సకల జనుల యాదిలో మన నర్సన్న ఎల్లప్పుడూ ఉంటారు. అమర్ రహే నాయిని నర్సింహా రెడ్డి. హైదరాబాద్ రోడ్ల మీద అప్పట్లో ( ఆయన యవ్వనంలో) చప్పుడు వచ్చింది అంటే అగో నర్సన్న వస్తున్నాడు, లేదా పోతున్నాడు అనేవారు. ఆయనను మరచిపోలేము. ఆయన నిర్మొహమాట మాటలు, కుండ బద్దలు కొట్టేసేవి అంటే అతిషయోక్తి కాదు.

## సింగూర్ బ్యాక్ వాటర్ కాలువను సందర్శించిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : మనూర్ మండల పరిధిలో ప్రవహించే సింగూర్ బ్యాక్ వాటర్ కాలువను సోమవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, రిటైర్డ్ ఇరిగేషన్ అధికారితో విట్ఠల్ రావుతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నారాయణఖేడ్ నియోజకవర్గం రైతులకు ఉపయోగపడే విధంగా ప్రాజెక్ట ఆయకట్టు కింద ఉన్న పొలాలకు నీరు అందించే విధంగా ప్రాజెక్ట రూపకల్పనకై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఇరిగేషన్ అధికారి విట్టల్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, ఎన్. ఎస్.యూ. ఐ నారాయణఖేడ్ నియోజకవర్గం అధ్యక్షులు దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---


## ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడానికె ప్రజావాణి




గుమ్మడిదల,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : మండల ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి గుమ్మడిదల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తాహసిల్దార్ గంగాభవాని తెలిపారు ఈ సందర్భంగా గంగాభవాని మాట్లాడుతూ మండల ప్రజల రెవెన్యూ సమస్యలతో పాటు గ్రామాలలో ఏ సమస్య ఉన్నప్పటికీ ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నట్లయితే వాటినీ సత్వర పరిష్కారా దిశగా చర్యలు తీసుకుంటామని సూచించారు గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ల పాలనతో అభివృద్ధి కొరవడిందని అలాంటి సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే తాత్కాలికంగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర రావు ఆర్ఐలు శ్రీనివాస్ రెడ్డి, సందీప్ కుమార్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## సదాశివపేటలో వ్యక్తి దారుణ హత్య



సదాశివపేట,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం సిద్దాపూర్ కాలనీలో మ్యదారి అనిల్ (32) ను హత్య చేసిన గుర్తుతెలియని దుండగులు. పాత గొడవలే హత్యకు కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న సదాశివపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం మరియు డాగ్స్ కార్డ్ రప్పించి హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్నారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని సీఐ మహేష్ గౌడ్ తెలిపారు.

---

## కాలుష్య బారి నుండి పాఠశాలను కాపాడండి

**- ప్రజావాణిలో వినతి**



హత్నూర,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని బోరపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు కాలుష్య బారిన పడి అనేక ఇబ్బందులు పడుతున్నారని సంగారెడ్డి కలెక్టరేట్ ప్రజావాణిలో గ్రామ యువకులు కమలాకర్, మల్లేశం, వినతి పత్రం ఇచ్చారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల చదువుతున్నటువంటి విద్యార్థులు వాయు కాలుష్యంతో రోగాల బారిన పడుతున్నారని శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాఠశాల చుట్టూ ఫార్మా కంపెనీలు ఉండడం మూలంగా గతంలో 600 మంది విద్యార్థులతో కలకలాడుతున్నటువంటి పాఠశాల ఇప్పుడు 300 మందికే పరిమితమై ఉపాధ్యాయులు కూడా సెలవులపై వెళుతూ బోధన సరిగా లేకుండా పోతుందని అందుకు ప్రభుత్వ పాఠశాలలో చదివినటువంటి విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని కాలుష్యం వెదజల్లే పరిశ్రమలపై చర్యలు తీసుకొని విద్యార్థులకు ప్రతినెల హెల్త్ క్యాంపు నిర్వహించాలని వారు వినతిపత్రంలో కోరారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి హెల్త్ క్యాంపు నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు.

---

## ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించాలి



నారాయణఖేడ్,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించాలని నారాయణఖేడ్ పురపాలక సంఘం కమిషనర్ జగ్జీవన్ అన్నారు. సోమవారం స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో చెత్త సేకరణ ఆటో డ్రైవర్లకు చెత్త సేకరణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేరుగా సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం శానిటేషన్ అధికారి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

---

## ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి1 లక్ష 25,000 ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు



జహీరాబాద్,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : జహీరాబాద్ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రంజోల్ గ్రామానికి చెందిన చాకలి బక్కప్ప తండ్రి మారుతి గారికి ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకులు సత్యం ముదిరాజ్,బక్కప్ప అన్న చాకలి మాణిక్ ద్వారా సమాచారం తెలుసుకున్న శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1 లక్ష 25,000 ఎల్ఓసిమంజూరు చేయించి మంజూరు పత్రాన్ని అందజేశారు.

---

## ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి




నాగలిగిద్ద,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : నాగలిగిద్ద మండలం కుబా తండాకు చెందిన భీమ్ రావు కూతురు శ్రీదేవి ఆనంద్ కుమారుడు సంతోష్ ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి సోమవారం హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి హాజరై వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పండరి, విట్టల్ రావు పటేల్, తాజా మాజీ జెడ్పిటిసి నాగేందర్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచ్ శకుంతల, కిషన్, విజయ్, శంకర్, కాశీరాం తదితరులు ఉన్నారు.

---

## సింగూర్ జలాలు జిల్లా ప్రజల హక్కు...సాగు త్రాగుకు ఇవ్వాల్సిందే

- పారిశ్రామిక జిల్లాగా పేరొందినా స్థానికులకు ఉపాధి.. ఉద్యోగ అవకాశాలు లేకపోవడం సిగ్గుచేటు
- కార్మికులకు శ్రమదోపిడి తప్పా కనీస వేతనాలు, రక్షణ కరువే
- జిల్లాలో కాలుష్యాన్ని అరికట్టాలి
- రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న జిల్లాకు మెట్రో సదుపాయం లేదు
- సిపిఎం నూతన జిల్లా కార్యదర్శిగా గొల్లపల్లి జయరాజుతో పాటు కమిటీ ఎన్నిక
- జహీరాబాద్ పట్టణంలో రెండ్రోజుల పాటు జయప్రదంగా ముగిసిన సిపిఎం మహాభలు...18 రకాల తీర్మానాలు
- విలేకర్ల సమావేశంలో వెల్లడించిన సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు







సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : సింగూర్ జలాలు జిల్లా ప్రజల హక్కు...సాగు త్రాగుకు ఇవ్వాల్సిందే, పారిశ్రామిక జిల్లాగా పేరొందినా స్థానికులకు ఉపాధి.. ఉద్యోగ అవకాశాలు లేకపోవడం సిగ్గుచేటని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. జహీరాబాద్ పట్టణంలో అక్టోబర్ 19,20 తేదీల్లో సిపిఎం జిల్లా 3వ మహాసభలు జయప్రదంగా ముగిశాయని తెలిపారు. మహాసభల్లో 18 రకాల తీర్మానాలు మహాసభల్లో చేశామని తెలిపారు. నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈరోజు స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి జయరాజు మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కార్మికులు శ్రమదోపిడికి తప్పా కనీస వేతనాలు చెల్లించడం లేదన్నారు. వీరికి ఎలాంటి రక్షణ కల్పించకుండా యాజమాన్యాలు పని చేయిస్తున్నాయన్నారు. జిల్లాలో కాలుష్యాన్ని అరికట్టాలని, కాలుష్యకారక పరిశ్రమలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ఇవ్వరాదని డిమాండ్ చేశారు. సంగారెడ్డి రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న జిల్లాకు మెట్రో సదుపాయం లేదన్నారు. గతంలో సిపిఎం ఆధ్వర్యంలో మెట్రో రైల్ సాధన కోసం పాదయాత్రలు, వివిధ రకాల ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. సంగారెడ్డి నుండి హైదరాబాదుకు నిత్యం ప్రజలు, విద్యార్థులు, వ్యాపారస్తులు వేలాదిగా ప్రయాణం చేస్తున్నారని ప్రభుత్వం తక్షణమే సంగారెడ్డి వరకు మెట్రో సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రభుత్వం వివిధ రకాల అభివృద్ధి పేర్లతో పేదల భూములు గుంజుకోవాలని చూస్తుందన్నారు. ధరణిలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరికాదన్నారు. అనేక చోట్ల చెరువులు, కుంటలు అన్యాకరతమవుతున్నాయని వీటిపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రానున్న కాలంలో ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా పోరాటాలు నిర్వహిస్తామని ఈ పోరాటంలో ప్రజలు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్, జి.సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు పి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

---

## పరవాళ్ళు తొక్కుతున్న సింగూరు ప్రాజెక్టు

**- ప్రాజెక్టు ఎగువ భాగంలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది**



పుల్కల్,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయినా సింగూరు ప్రాజెక్టు అట్టి ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం29.917 టీఎంసీలు కాగా ఇప్పటి వరకే ప్రాజెక్టు నిండుకుండగా మారడంతో అట్టి ఇరిగేషన్ శాఖ అధికారులు దిగువకు నీటిని బదులుతున్నారు అయినా కూడా ఎగువ ప్రాంతం అయినా కర్ణాటక మహారాష్ట్ర నుండి భారీ ఎత్తున నీరు రావడంతో సోమవారం నాడు రెండు గేట్ల ను రెండు మీటర్ల పైకి ఎత్తి దిగివకు నీటిని బదులుతున్నారు దీంతో ఇరిగేషన్ శాఖ అధికారులు మంజీరా పరిహాక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు అంటున్నారు ముఖ్యంగా మంజీరా పరిహార ప్రాంతాల ప్రజలు రైతులు మత్స్యకారులు గొల్ల కాపరులు పసికాపరులు ఎవరు కూడా మంజీర తీరం వైపు వెళ్ళవద్దని హెచ్చరికలు జారీ చేశారు కావున మంజీరా తీరం వైపు ఉన్న ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు నీటి ప్రవాహం ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని వారు అన్నారు కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు ఇప్పటికే ప్రాజెక్టులోకి ఇన్ఫ్లో 12 వేల క్యూసెక్కుల నీరు వస్తుందని అధికారులు తెలిపారు అట్టి నీటిని దిగకు వదులుతున్నామన్నారు కావున మంజీరా పరిహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు అన్నారు.

# ఈ ఇరుక్కు రోడ్డున ప్రయాణం సాగేదెలా

- కొండాపూర్ మండల కేంద్రంలోని మ్యూజియం ముందున్న రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారుతుంది.
- వర్షాలు పడడంతో రోడ్డుకి ఇరువైపులా భారీ గుంతలు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- ఈ సమస్యను పరిష్కరించేది ఎవరు?




కొండాపూర్,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : కొండాపూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి మ్యూజియం ముందున్నటువంటి రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారుతుంది నిత్యం ఈ రోడ్డు పైన పలు గ్రామాలకు ఎన్నో వాహనాలు వెళ్తూ వస్తూ ఉంటాయి. పోలీస్ స్టేషన్కు ముందు ఉండడంతో పలువురు తమ తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్ కి మరియు మండలం కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు తమ తమ పనులకు ప్రజలు రైతులు ప్రతి ఒక్కరు వస్తూ ఉంటారు.వచ్చి సమస్యలు పరిష్కారం చేసుకుని వెళ్ళేటప్పుడు కూడా ఈ రోడ్డు గుండా వాహనదారులు అదుపుతప్పి యాక్సిడెంట్లు అయి ఆసుపత్రుల పాలవుతున్నారు. దీనికి తోడు వర్షాలు పడినప్పుడల్లా మ్యూజియం పైన ఉన్న ఘాట్ రోడ్ నుంచి ఇసుక కొట్టుకు వచ్చి పోలీస్ స్టేషన్ మరియు పక్కనే ఉన్న సబ్ స్టేషన్ వరకు ఇసుక మొత్తం రోడ్ పైన చేరి ద్విచక్ర వాహనాలు,కార్లు, ఇసుక పైన జారీ స్కిడ్ అయి పడి గాయాల పాలవుతున్నారు. రోడ్డు వెడల్పుగా లేకపోవడంతో మ్యూజియం సంబంధించిన స్థలాన్ని మొత్తం చుట్టూ వారు ప్రహరీ గోడ నిర్మించుకున్నారు. రెండు ప్రహరీ గోడల మధ్యలో నుండి ఉన్న రోడ్డు కొండాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్తుంది అటువైపు ప్రహరీ కూడా ఇటువైపు ప్రహరి కూడా నిర్మించడంతో మధ్యలో రోడ్డు చిన్నగా అయ్యి వాహనాలు ఎక్కువగా వచ్చినప్పుడు ఎటు వెళ్లని పరిస్థితుల్లో మళ్లీ రివర్స్ వచ్చి వాహనదారులు సమస్యను పరిష్కరించుకుంటున్నారు. అయితే ఈ సమస్యను పరిష్కరించే అధికారులే లేరా అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. పోలీస్ స్టేషన్ ముందు వచ్చి ఇసుక చేరడం వల్ల చాలామంది వాహనదారులు ద్విచక్ర వాహనాలు స్కిడ్ అయ్యి ఆక్సిడెంట్లు అవుతున్నాయి. వెంటనే సంబంధిత అధికారులు రోడ్డుపైన ఇసుక కొట్టుకు రాకుండా అదేవిధంగా రోడ్డుకి ఇరువైపుగా ఉన్నా గుంతలను సిమెంట్ తో కానీ బీటి రోడ్డు పూర్తిగా వేసి ఆ గుంతలలో వాహనాల టైర్లు వెళ్లకుండా యాక్సిడెంట్ కాకుండా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని వాహనదారులు కొండాపూర్ గ్రామస్తులు మరియు కొండాపూర్ మండల కేంద్రానికి వచ్చే వివిధ గ్రామాల ప్రజలు మెతుకు సీమ పత్రిక ద్వారా కోరుతున్నారు.

# పాఠశాలకు మంచి పేరు తెచ్చడం ఎంతో హర్షించదగ్గ విషయం

**- మాచర్ల విజయ్ కుమార్**



పుల్కల్,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : తమ పాఠశాలకు మంచి పేరు తెచ్చిన వారికి ఈనెల 18న సంగారెడ్డిలో జరిగిన శాంతియ గర్ల్ లోని సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో వెయిటింగ్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు నిర్వహించారుమనీ ఇట్టి కార్యక్రమం సంగారెడ్డి లోని జిల్లా కోర్టు సమీపంలో ఎంఎస్ క్రికెట్ అకాడమీలో ఎస్ టి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఎస్ టి ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అమూల్యమ్మ తెలిపారు అలాగే ఈ నెల 19న జరిగిన ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్లో అండర్బి 17. బాలుర బాలికల ఎంపికల్లో ఉమ్మడి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలబడిన సాయి కృష్ణవేణి హై స్కూల్ జోగిపేట పాఠశాలకు కు చెందిన స్రాగ వి. గ్రామం అల్లాదుర్గం. అంతేకాకుండా ఎస్ జి ఎఫ్ అండర్ 17 లో 17 సంవత్సరాల లోపు స్వర్గవి ప్రథమ స్థానంలో నిలిచి తమ పాఠశాలకు ఎంతో పేరు తెచ్చిందని అట్టి పాఠశాల ప్రిన్సిపాల్ ఆమెకు ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు ఇకముందు కూడా ఇలాంటి మరెన్నో పథకాలు సాధించాలని ఆయన అన్నారు.

# ప్రజావాణిలో సమస్యలు పరిష్కారం కావడం లేదు

**- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పంబాల దుర్గాప్రసాద్**



సంగారెడ్డి కలెక్టరేట్,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలకు న్యాయం జరగడం లేదని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పంబాల దుర్గాప్రసాద్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.ఈరోజు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కి జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రజలకు న్యాయం చేయాలని దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు కలెక్టర్ గారు, జెసి గారు, డిఆర్ఓ, ఆర్డీవోలు ఆదేశాలు ఇవ్వడం పరిపాటి తప్ప సమస్యలు పరిష్కారమై నిర్భాగ్యులకు న్యాయమాయే దిశగా ఈ ప్రజావాణి పనిచేయడం లేదని ఈ సందర్భంగా ఆయన తెలపడం జరిగింది. జిల్లాలో నిరుపేదల భూములు ఆన్లైన్లో లేకుండా పోవడంతో అనేక మార్లు దరఖాస్తులు చేసుకున్న నేటి వరకు సమస్యలు పరిష్కారం కాకపోవడం సంబంధిత అధికారులు నిర్లక్ష్యమే కారణమని కావున వారిపై చర్యలు తీసుకొని నిరుభాగ్యులకు న్యాయం జరిగేలా చూడాలని సంగారెడ్డి జిల్లా అంబేద్కర్ సంఘంగా కలెక్టర్ గారిని ఉన్నతాధికారి కి డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ వారంలో ఇచ్చిన ఫిర్యాదులను పూర్తి చేయలేని అధికారులపై చర్యలు తీసుకుంటే తప్ప ప్రజావాణి ఫలితం ఉండదని నిర్భాగ్యులకు మేలు జరగదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పంబల్లా దుర్గాప్రసాద్, జోగ్గల రాజు, గోపాల్ నాయక్,కే రాజ్ కుమార్, కే శంకరయ్య, రాజేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఓటరు జాబితా 2024-25 స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి

- ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు మిషన్ మోడ్ లో పూర్తి చేయాలి
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి





సంగారెడ్డి కరస్పాండెంట్,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : జిల్లాలో ఓటర్ జాబితా సవరణ 2024-25 సంబంధించి ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పనపై జిల్లాల కలెక్టర్ లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్ లో పూర్తి చేయాలన్నారు. అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని, .ఓటర్ జాబితా సవరణ 2024-25 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీని కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని సూచించారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలన్నారు. యువ ఓటర్ల నమోదుతో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఓటర్ జాబితా రూపకల్పనపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని, ఏ ఒక్కరిని వదలకుండా ఓటు హక్కు కల్పించాలన్నారు. అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ మాధురి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ అంథోని, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలి

- సంజీవ్ రావు పేట ఘటన పునరావృతం కాకూడదు
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




సంగారెడ్డి కరస్పాండెంట్,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : జిల్లాలో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి కలెక్టర్ మాట్లాడుతూ త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా నిరంతరం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సంజీవ్ రావుపేట లాంటి ఘటనలు జరుగకుండా అధికారులు, గ్రామ ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు గ్రామాల పర్యటనలు చేపట్టి, పంచాయతీ సెక్రటరీల విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా తనిఖీ చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రతి రోజు బ్లీచింగ్ పౌడర్ వాడకంతో శానిటేషన్ పనులు చేయాలని, వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి వాటికి క్లోరినేషన్ విధానం నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 71 ఫిర్యాదులు ప్రజల నుంచి అందాయని వాటిని తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమాశేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డీఆర్ ఓ పద్మజ రాణి, ఆర్ డీఓ రాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవోపేతంగా యంత్రప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్టపణ మహోత్సవం

సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లోని హనుమాన్ మందిరం పునఃప్రారంభం మహోత్సవం సందర్భంగా గత ఆరు రోజుల నుంచి నిరంతరం విరామం లేకుండా భగవంతుణ్ణి నామస్మరణ తో భజన చేస్తూ నిర్వహించిన సప్త కార్యక్రమం చివరిరోజు సోమవారం యంత్ర ప్రతిష్ట,పచాయథానా దేవతల విగ్రహాల ప్రతిష్ట,ధ్వజస్తంభం ప్రతిష్టపణతో ముగిసింది, ముందుగా సద్గురు మాధవనంద సరస్వతి స్వామి కరకములచే స్వస్తివాచనము,మంటపపూజ, శ్రీఆంజనేయస్వామికి అభిషేకం, పూజాకార్యక్రమం, దేవత పూజ షోడశ ఉపచార పూజ,హోమం, యంత్ర ప్రతిష్ట,గణేశుడు శివుడు,నంది,దుర్గాభవాని ,విష్ణుమూర్తి, సూర్యభగవానుడు,స్వామివారి వాహనం ఒంటె (పచాయథానా దేవతల విగ్రహల ప్రతిష్ట గావించి) ,ధ్వజస్తంభం ప్రతిష్టపణ, వేదఘోష తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించి మహా హారతిని ఇచ్చి తీర్థప్రసాదాలను అందించారు,అలాగే ఆలయ సన్నిధిలో అన్నప్రసాదా వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సద్గురు మాధవనంద సరస్వతిస్వామి,గంగాధర శివాచార్య స్వామి, సద్గురు చిన్మయ జ్ఞాని చెన్న మల్లిఖార్జున స్వామి పాల్గొని మాట్లాడుతూ భక్తులందరూ లోభ, క్రోధ,మోహాలన్ని వదిలి అందరూ భగవంతుని పూజాకార్యక్రమాలు, నామస్మరణ చేస్తూ జీవితం ధన్యం చేసుకోవాలని,ప్రతిఒక్కరు అత్యాశకుపోయి జీవితాలను పడుచేసుకోకుండా సన్మార్గంలో నడవాలని సూచించారు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమంతుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి,స్వామివార్లు చెప్పిన వాటిని ఆసక్తి గా విన్నారు.ఇంతపెద్ద మహత్కార్యంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొని విజయవంతం చేసిన చిన్నాపెద్దా అని తేడాలేకుండా ప్రతిఒక్కరికి పేరుపేరునా సన్మానించారు.

# సంగారెడ్డి జిల్లాలో రైతు కోసం పరిష్కారమమైన భూమి సమస్య

- పాథ్లోత్ సాలిభాయ్ సక్సెస్ స్టోరీ



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ మండలం, కొండాపూర్ గ్రామంలో సొంత భూమి కోసం 20 సంవత్సరాలుగా పోరాడిన కొండాపూర్ గ్రామానికి చెందిన పాథ్లోత్ సాలిభాయ్ వారి జీవితం గడచిన కథ, సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు చేసిన చర్యల ఫలితం – ఈ కథలోప్రతిబింబితమవుతుంది.

రైతుల సమస్యలను పట్టించుకోని స్థితిలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా పరిష్కార మార్గాలు సాధ్యమవడం, పాథ్లోత్ సాలిభాయ్ వారి కుటుంబం కోసం ఒక పెద్ద విజయాన్ని తీసుకొచ్చింది. ఈ కథ సమాజంలో రైతుల ఆకాంక్షలకు, అధికారుల జవాబుదారీతనానికి అద్దం పడుతుంది.

భూమి సమస్య ప్రారంభం :– సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన శ్రీమతి పాథ్లోత్ సాలిభాయ్, వారి భర్త చావులయా నాయక్‌తో కలిసి వ్యవసాయ రంగంలో కృషి చేస్తూ జీవిస్తున్నారు. వ్యవసాయ కూలీగా కూడా పని చేస్తూ, పొలం పనుల్లో వారు నిత్యం కష్టపడుతున్నారు. సుమారు 20 సంవత్సరాల క్రితం, పాథ్లోత్ సాలిభాయ్‌కి ఉన్న 1 ఎకరం, 35 గుంటల భూమిలో ఒక ఎకరం మిస్సింగ్ అయింది, కేవలం 35 గుంటల భూమికే పట్టా లభించింది. ఈ అన్యాయాన్ని సరిచేయడానికి వారు ఎన్నో సార్లు ప్రభుత్వ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు, కానీ వారు నిరాశపడి, ఏదీ సాధించలేకపోయారు.

పట్టా మిస్ అవ్వడం – కష్టకాలం: – భూమి పట్టా లేనందున పాథ్లోత్ సాలిభాయ్ తరచూ తన కుటుంబాన్ని పోషించడానికి తీవ్రంగా కృషి చేయాల్సి వచ్చింది. 20 సంవత్సరాల పాటు ఆమె, ప్రభుత్వం వద్ద, డివిజన్ ,మండల రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు చేసుకుంటూనే ఉన్నారు. కానీ ఎప్పటికీ ఈ సమస్యను పరిష్కరించడానికి ఎవరూ ప్రయత్నం చేయలేదు. పరిస్థితులు మారుతాయని ఆశతో ఉన్న ఆమెకు ఎప్పుడూ నిరాశే ఎదురైంది. అయితే తేదీ 27.02.2023 న, గత సంవత్సరం ధరణి లోనూ ధరఖాస్తు చేశారు.

ప్రజావాణి కార్యక్రమంలో అవకాశం:– అయితే 2024లో పాథ్లోత్ సాలిభాయ్ కు తీరని కష్టాలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా పరిష్కరించుకునే అవకాశం వచ్చింది. 21.10.2024 న సోమవారం రోజున జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె తన సమస్యను ప్రజావాణి ద్వారా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముందు ఉంచారు. వారి సమస్యను వినిపించిన తర్వాత కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ రికార్డులు పరిశీలించి, భౌతిక కబ్జాలపై విచారణ చేపట్టారు.

క్రాంతి వల్లూరు కలెక్టర్ పాత్ర:– జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు వ్యవహారంలో దృఢత్వం చూపించారు. పాథ్లోత్ సాలిభాయ్ దరఖాస్తు ప్రజావాణి ద్వారా వచ్చిన వెంటనే ఆమె సమస్యను సత్వర పరిష్కారం కోసం చర్యలు తీసుకున్నారు. TM–33 మాడ్యూల్ కింద ధరఖాస్తును ఉంచి ప్రాసెస్ చేయించారు. రెవెన్యూ అధికారులు భూమి రికార్డులను సరిచూడగా, వారి మిస్సింగ్ భూమి గుర్తించబడింది.

విజయం - పాస్ బుక్ అందింపు:– జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారికంగా పాథ్లోత్ సాలిభాయ్ కు నం. T09160090171తో కూడిన పాస్ బుక్‌ను 21.10.2024 సోమవారం రోజున స్వయంగా అందజేశారు. సెర్వే.నెం.26/20EEలో 1 ఎకరం భూమి పాస్ బుక్ లో నమోదు చేయడంతో, పాథ్లోత్ సాలిభాయ్ తన భూమి పూర్తి స్థాయిలో తిరిగి పొందినట్లైంది. ఈ విజయం ఆమెకు, ఆమె కుటుంబానికి ఒక గొప్ప ఆనందాన్నిచ్చింది.

పరిష్కారం అనుభవం: – 20 సంవత్సరాలుగా భూమి కోసం జరిగిన పోరాటం ఒక సార్వత్రిక రైతు సమస్యకు అద్దం పడుతుంది. పాథ్లోత్ సాలిభాయ్ వంటి రైతులు తమ సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం కృషి చేయవలసిన పరిస్థితులు రైతుల వాస్తవ జీవనానికి నిదర్శనం. ఈ తరహా సమస్యలు ప్రజావాణి వంటి కార్యక్రమాలు ద్వారా పరిష్కారమవడంలో, అధికారులు సమర్థవంతంగా వ్యవహరించడంలో వారికి ఒక కొత్త ఆశ అందిస్తుంది.

రైతు అభివృద్ధికి ప్రజావాణి ప్రాధాన్యత: – పాథ్లోత్ సాలిభాయ్ వంటి రైతులు ప్రజావాణి కార్యక్రమం ద్వారా తమ సమస్యలు పరిష్కరించుకోగలిగిన సందర్భంలో, ఈ కార్యక్రమం పైన నమ్మకం పెరుగుతోంది. అధికారులు విన్నపాలను, దరఖాస్తులను శ్రద్ధగా పరిశీలించి పరిష్కార మార్గాలు సూచించడం రైతులకు గుణపాఠం.ఈ సందర్భంలో,జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు చేసిన కృషి ప్రశంసనీయం.

# అమరుల త్యాగాలు మరువలేనివి

**- జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి**





మెదక్ స్టాఫ్ రిపోర్టర్,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు.103 యూనిట్ల రక్త దానం రక్తదానం ప్రాణదానం", రక్తదానంపై అపోహలు వద్దు:జిల్లా ఎస్పీ.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగలను స్మరిస్తూ జిల్లా ఎస్పీ శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి రక్త దాన శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా రక్త దానం చేయడం జరిగింది.ఈరక్త దానంలో జిల్లా ఎస్పీ తో పాటు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎస్.మహేందర్ రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరులైన పోలీస్ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ.. వారి కుటుంబాలకు పోలీస్ శాఖ తరుపున ప్రగాఢ సంతాపన్ని ప్రకటించారు. అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం సంఘవిద్రోహశక్తులచే పోరాడి ప్రాణత్యాగాలు చేశారన్నారు. వారి త్యాగాలను వెలకట్టలేనివని కొనియాడారు. అలాగే థలసేమియా, క్యాన్సర్, మెడికల్ ఎమర్జెన్సీ పేషంట్లు, బ్లడ్ కేన్సర్ రోగులు, హిమోఫీలియా, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి, తదితర జబ్బులతోబాధపడుతున్న వారి కోసం ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని ఎస్పీ అన్నారు. రక్తదానం మహాదానమని, రక్తదానంపై అపోహలు వద్దన్నారు. ఈ బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో పోలీసులతోపాటు, ప్రజలు, యువకులు రక్త దానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ రక్తదాన కార్యక్రమంలో జిల్లా డిఎస్పీ లు,సీఐ లు ఎస్సై లు, రెడ్ క్రాస్ సొసైటీ వారు, పోలీస్ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# మా ప్లాట్లు మాకు కావాలి


**- కొల్లూర్ లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ డిమాండ్ - పోలీస్ స్టేషన్లో కంప్లైంట్**



రామచంద్రాపురం,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : కష్టపడి కొనుక్కున్న తమ ప్లాట్లు తమకు కావాలని లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరులో లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు తమ ప్లాట్లను చూసుకునేందుకు స్థలం వద్దకు చేరుకున్నారు. అదే సమయంలో అక్కడ వేరేవాళ్లు తమ స్థలంలో ఉండడంతో వారితో వాగ్వాదం చోటుచేసుకుంది. ఇరు వర్గాలు గొడవకు దిగడంతో సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. తమ ప్లాట్ల స్థలంలోకి ఇతరులు ఏ విధంగా వచ్చి ఉంటారని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని సభ్యులు పోలీసులను కోరారు. అనంతరం లిఖిత పూర్వకంగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్లాట్ ఓనర్స అసోసియేషన్ సభ్యులు మూర్తి, రామ్మోహన్ రావు, యునస్ మాట్లాడుతూ కొల్లూర్ లోని సర్వే నంబర్లు 172, 173, 174, 175, 177, 179, 180, 181, 182, 183, 184, 185, 186, 187, 188, 189, 190 లలో మొత్తం 1200 ప్లాట్లు 1984 సంవత్సరంలో కొనుగోలు చేశామని అన్నారు. అనంతరం కొంతమంది తయారు చేసుకున్న ఫోర్జరీ డాక్యుమెంట్లతో తమ ప్లాట్లు వారివని భయాందోళనకు గురి చేస్తూ అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని ఏసిపి, ఇన్స్పెక్టర్లను కోరారు.

# నారాయణ కాలేజ్ యాజమాన్యం వేధింపుల వల్లే విద్యార్థిని మృతి

- విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై కఠినమైన చర్యలు తీసుకోవాలి
- విద్యార్థిని కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి
- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : హైదరాబాద్ బాచుపల్లి లోని నారాయణ కాలేజ్ హాస్టల్ లో సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం నాగిరెడ్డిపల్లి చెందిన ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థిని మృతిపై విచారణ జరిపి కాలేజ్ యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దసరా సెలవుల తర్వాత నిన్న తల్లిదండ్రులు కాలేజ్ హాస్టల్ లో వదిలి వెళ్ళి తిరిగి ఇంటికి చేరుకునేసరికి మీ పాప స్పృహ కోల్పోయిందని సిబ్బంది తెలపడం తల్లిదండ్రులు కాలేజ్ చేరుకునేసరికి మృతి చెందిందని చెప్పడం చూస్తే యాజమాన్యం వేధింపులతోనే విద్యార్థిని చనిపోయినట్లు కనిపిస్తోంది అన్నారు కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు అసలు రాస్తున్న విద్యాసంస్థల యాజమాన్యాలకు ప్రభుత్వాలకు కనువిప్పు కావడం లేదని అన్నారు ఇంకా ఎంతమంది విద్యార్థులు బలి కావాలనుకుంటున్నారని ప్రశ్నించారు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ మృతిపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని విద్యార్థి కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ పునః ప్రారంభం మహోత్సవము కార్యక్రమంలో పాల్గొన్న అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్





రాయికోడ్,అక్టోబర్ 22 ( మెతుకు సీమ న్యూస్) : రాయికోడ్ మండల కేంద్రమైన రాయికోడ్ లో సోమవారం నాడు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ పునః ప్రారంభం మహోత్సవము కార్యక్రమంలో పాల్గొన్న అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గారు. ఆంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం అక్కడి భక్తులతో కాలియతిరిగారు క్రాంతి కిరణ్. అనంతరం అందరితో పాటు సహపంక్తి భోజనాల్లో పాల్గొన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో రైకోడ్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చేవల్ల విట్టల్ మాజీ టెంపుల్ చైర్మన్ సంగమేశ్వర పటేల్, వరం వైస్ ప్రెసిడెంట్ తుకారం మండల యూత్ అధ్యక్షుడు అంజి ముదిరాజ్. లక్ష్మణ్ , సంగమేశ్వర్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com